మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 159
పేజీలు : 4

శనివారం 03 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook



## నిందితుడు సోనియాను ఎలా కలిశాడు

• కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్

**టీ మీడియా,జనవరి 2, ఢిల్లీ బ్యూరో :**
శబరిమల దొంగతనం కేసులో కాంగ్రెస్? నాయకులపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్? కీలక వ్యాఖ్యలు చేశారు. నిందితుడికి కాంగ్రెస్ ఎంపీ అదూర్ ప్రకాశ్?తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. బంగారం కేసులో ప్రధాన నిందితుడైన ఉన్నికృష?న్ పొట్టి సోనియా గాంధీని వంటి నాయకురాలిని ఎలా చేరుకున్నారన్న ప్రశ్నను లేవనెత్తారు. ప్రధాన నిందితుడు ఉన్నికృష?న్ పొట్టితో అదూర్ ప్రకాష్ ఉన్న ఫొటో బయటకు వచ్చిన నేపథ్యంలో విజయన్? తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అంతకుముందు తాను విలేకరుల సమావేశంలో ఫొటో గురించి ప్రస్తావించానని విజయన్? అన్నారు. ఆ ఫొటోలో సోనియా గాంధీతో పాటు, పతనంతిట్ట ఎంపీగా ఉన్న అదూర్ ప్రకాష్ మరో ఇద్దరు వ్యక్తులు కూడా ఉన్నారని పేర్కొన్నట్లు విజయన్? తెలిపారు. అయితే ఫొటోలో సోనియా గాంధీ పక్కన నిలబడి ఉన్న వ్యక్తులు ఎవరని విజయన్? ప్రశ్నించారు. ఫొటోలో ఉన్న వారిలో ఒకరు బంగారం కేసులో కీలక నిందితుడిగా తేలడని పేర్కొన్నారు. అయితే పొట్టిని మొదట ఎక్కడికి తీసుకువచ్చారు? అదే సందరభ్రే. పొట్టి ఒంటరిగా అక్కడికి చేరుకోలేదు. అతనితో పాటు మరికొందరు కూడా ఉన్నారు" అని విజయన్? ఆరోపించారు.

**సోనియా గాంధీని ఎలా కలవగలిగాడు..?**
ఇదిలా ఉండగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్? వరుస ప్రశ్నలను లేవనెత్తారు. ఫొటోలో ఉన్న ఇద్దరు వ్యక్తులు సోనియా గాంధీ లాంటి వారిని, అది భారతదేశంలో అత్యున్నత స్థాయి భద్రత కలిగిన రాజకీయ నాయకురాలిని ఎలా చేరుకోగలిగారని ప్రశ్నించారు. మరోవైపు

మిగతా 4లో..

# మూసీ నదిలో ఏడాదంతా నీళ్లు

## ప్రవహించడానికి ప్రణాళికలు

• అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా, జనవరి 2, హైదరాబాద్ బ్యూరో :**
మూసీ నదిలో ఏడాదంతా నీళ్లు ప్రవహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన కన్సల్టెంట్? కోసం గ్లోబల్? టెండర్లు పిలిచామని, 3 సంస్థలు జాయింట్? వెంచర్? కింద మూసీ పునరుద్ధరణ చేపట్టాయని తెలిపారు. గోదావరి నుంచి 20 టీఎంసీలు నగరానికి తరలించాలని ప్రణాళిక రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. శాసనసభలో మూసీ పరివాహన ప్రాంతాల అభివృద్ధిపై చర్చ సాగుతోంది. మూసీ నది అనంతగిరిలో మొదలై వాడపల్లి వద్ద కృష?లో కలుస్తుంది. మూసీ నది దాదాపు 240 కి.మీ. మేర ప్రవహిస్తుంది. హిమాయత్?సాగర్? ఎగువన మూసీలో ఈసా నది కలుస్తుంది. రెండు నదుల సంగమ ప్రాంతంలో బాపూఘాట్? ఏర్పాటు. ఈసాకు హిమాయత్?సాగర్?, మూసీకి ఉస్మాన్?సాగర్? ప్రాజెక్టులు ఉన్నాయి. రెండు నదులు లంగర్? హౌస్? బాపూఘాట్? వద్ద కలుస్తాయి. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీ పరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1908లో ఉస్మాన్?సాగర్? చేపట్టారు. 1922 నాటి ఉస్మాన్?సాగర్?, హిమాయత్?సాగర్? ప్రాజెక్టులు చేపట్టారు.' అని సీఎం రేవంత్?రెడ్డి తెలిపారు. నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే నగర ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి తెలిపారు. గతంలో జలవనరులను కాపాడుకునే ప్రయత్నాలు జరగలేదన్నారు. జలవనరులను కలుషితం చేసి, కబ్జాలు పెట్టి, ఫాంహౌస్?లు కట్టారని గుర్తు చేశారు. ఫాంహౌస్?ల డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారని వివరించారు. నిందితులపై ఉక్కుపాదం మోపి డ్రైనేజీలను కూలగొట్టి చర్యలు చేపట్టామని తెలిపారు. జన్వాడ, మొయినాబాద్?లో ఫాంహౌస్?ల విషయంలో దాడులు జరిగాయన్నారు. రూ.కోట్లు ఖర్చు పెట్టి సోషల్? మీడియాలో దుష్ప్రచారం చేశారని, పేదలకు మంచి జరగాలనే ఎన్ని విమర్శలు వచ్చినా వెనక్కి తగ్గలేదన్నారు.

**సుందరీకరణపై అధ్యయనం చేశాం**
నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై అధ్యయనం చేశామని సీఎం రేవంత్?రెడ్డి వివరించారు. లండన్?, జపాన్?, జర్మనీ, సింగరూప్?, దక్షిణకొరియాలో అధ్యనం చేశామన్నారు. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకుని వ్యాపార కేంద్రాలుగా మార్చారని తెలియజేశారు. ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీ వ డు తు న్నా య ని చెప్పారు. గుజరాత్?లో సబర్మతి నది అభివృద్ధి కోసం 60 వేలు కుటుంబాలను తరలించిన విషయం గుర్తు చేశారు. యూపీలో గంగా నది ప్రక్షాళన చేసి రివర్? ఫ్రంట్?ను ఏర్పాటు చేశారన్నారు. నది పరివాహక ప్రాంతాల అభివృద్ధికి బీజేపీ ఎన్నికల అజెండాగా మార్చారని వివరించారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించలేదని, నదీ పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్రత్యామ్నాయం కోరామన్నారు.

**నిజాంలు చేసిన అభివృద్ధి కనుమరుగు**
నదీ పరివాహక ప్రాంతాన్ని వ్యాపార కేంద్రంగా నిజాంలు తీర్చిదిద్దారని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి నాటి విషయాలను గుర్తు చేసుకున్నారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్? పోటీ పడేలా నిజాంలు తీర్చిదిద్దారన్నారు. ఇప్పుడు నిజాంలు చేసిన అభివృద్ధిని కనుమరుగు చేశారన్నారు. నదులు కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా చేశారని ఆవేదన చెందారు. హైదరాబాద్?లో మురుగు కాలువలను మూసీ నదికి కలిపారని అసహనం వ్యక్తం చేశారు. మూసీ నది కలుషితం వల్ల నల్గొండ జిల్లా ప్రజలు జీవించలేని పరిస్థితి ఎదురైందన్నారు. కలుషిత నీటి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారని సీఎం పేర్కొన్నారు.

**గండిపేట నుంచి గౌరెల్లి వరకు ఎలివేటెడ్? కారిడార్**
గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. మేర ఎలివేటెడ్? కారిడార్? నిర్మాణం చేయనున్నట్లు సీఎం రేవంత్?రెడ్డి వివరించారు. ఓఆర్?ఆర్? 160 కి.మీ ఉంది. ఈ మధ్యలో నుంచి వెళ్లినా 80 కి.మీ. దూరం ప్రయాణించాలన్నారు. గండిపేట-గౌరెల్లి కారిడార్? చేపడితే 55 కి.మీ. ప్రయాణిస్తే గమ్యం చేరవచ్చన్నారు. నార్సింగి, బాపూఘాట్?, చార్మినార్?, చాదర్?ఘాట్?, నాగోల్? వద్ద జంక్షన్? ఏర్పాటు చేశామన్నారు. ప్రతి జంక్షన్?లో ట్రంపెట్ల ద్వారా ఓఆర్?ఆర్? నుంచి సిటీలోకి వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. రూ.450 కోట్లతో రెండేళ్లలో మీరాలం ట్యాంకు అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఓల్డ్? సిటీనీ ఒరిజినల్? సిటీగా ప్రపంచంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని ఘంటాపదంగా చెప్పారు. గౌలిగూడ వద్ద వదిలేసిన మెట్రోను చాంద్రాయణగుట్ట వరకు పొడిగిస్తున్నామని తెలిపారు. రేవంత్?రెడ్డి రియల్? ఎస్టేట్? బ్రోకర్?గా మారారని విమర్శిస్తున్నారని, రియల్? ఎస్టేట్? అభివృద్ధి చేసి వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. రియల్? ఎస్టేట్? విస్తరిస్తే పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు వాతంట అవే వస్తాయన్నారు.

# అసెంబ్లీ నుంచి వాకౌట్

• సమావేశాలు బహిష్కరించాలని నిర్ణయం



**టి మీడియా,జనవరి 2, , హైదరాబాద్ బ్యూరో :**
శాసనసభ నుంచి బీఆర్ఎస్ పార్టీ శాసన సభ్యులు వాకౌట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన తర్వాత సభలో మాట్లాడేందుకు, నిరసన తెలిపేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఆరోపణలు చేశారు. సభలో ప్రభుత్వం పెట్టే బిల్లులపై చర్చకు దూరంగా ఉండాలని వారు నిర?యించారు. ఎమ్మెల్యేల ప్రవేశద్వారం వద్ద బీఆర్ఎస్? ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారంటూ ఆరోపిస్తూ నినాదాలు చేశారు. అనంతరం గన్‌పార్క్ వద్దకు చేరుకుని అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం బీఆర్ఎస్? పార్టీ ఎమ్మెల్యే హరీశ్?రావు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్నట్లుగా ప్రకటించారు.

**మైక్ ఇవ్వకపోవడం ప్రతిపక్షం గొంతు నొక్కడమే** సభలో సభ్యులకు సమాన హక్కులుంటాయని వాటిని స్పీకర్ కాపాడాలని భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్టీ నాయకుడు, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఏడు రోజుల సభ నిర్వహణకు సంబంధించి బీఏసీలో(బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో) చర్చకు రాలేదని చెప్పారు. సభలో చర్చించే అంశాలను 24 గంటల ముందు పంపాలని హరీశ్?రావు డిమాండ్ చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వడం లేదని ఆయన ఆక్షేపించారు. నిరసనలు తెలిపేందుకు మైక్ ఇవ్వకపోవడం ప్రతిపక్షం గొంతు నొక్కడమేనని హరీశ్?రావు మండిపడ్డారు. ప్రశ్నోత్తరాల సమయంలో నిరసన తెలపడం ప్రతిపక్ష సభ్యుల హక్కు అని వివరించారు. ఈ సందరభ్రేగా సీఎం రేవంత్ రెడ్డిపై పలు విమర్శలు గుప్పించారు.

**అసెంబ్లీ సమావేశాలు బహిష్కరిస్తున్నాం**
మరోవైపు అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నిర?యించింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు, స్పీకర్ వైఖరికి నిరసనగానే ఈ నిర?యం తీసుకున్నట్లుగా హరీశ్?రావు వివరించారు. గన్?పార్క్? వద్ద నిరసన తెలియజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి బయటకు వచ్చామన్నారు. ప్రజాస్వామ్య విలువలకు అధికారపార్టీ పూర్తిగా తిలోదకాలు ఇచ్చిందని హరీశ్?రావు మండిపడ్డారు. సభను సీఎం రేవంత్ రెడ్డి బూతుల మయం చేశారని హరీశ్? విమర్శించారు. ఆయన వ్యాఖ్యలపై నిరసన తెలిపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా తమకు అవకాశం ఇవ్వలేదన్నారు. 'సీఎంను విమర్శించవద్దని స్పీకర్ అంటే ఎలా? ప్రధానిని రాహుల్‌గాంధీ విమర్శించడం లేదా? మూసీ కంటే ముందు సీఎం నోరు ప్రక్షాళన చేయాలి' అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అసెంబ్లీని గాంధీభవన్, సీఎల్పీ సమావేశంలా రేవంత్ మారుస్తున్నారన్నారు. మేం ప్రశ్నిస్తే అడ్డగోలుగా చిల్లర మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యలు, సభాపతి వైఖరికి నిరసనగా అసెంబ్లీ సమావేశాలు బహిష్కరించాలని నిర?యం తీసుకున్నామని హరీశ్?రావు తెలిపారు.

## దేశంలో వైట్ కాలర్ ఉగ్రవాదం పెరుగుతోంది

• రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన



**టీ మీడియా, జనవరి 2, ఢిల్లీ బ్యూరో :**
దేశంలో 'వైట్ కాలర్' ఉగ్రవాదం పెరుగుతున్న ధోరణి ఆందోళన కలిగిస్తోందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అత్యంత విద్యావంతులైన కొందరు సమాజానికి, దేశానికి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో భూపాల్ నోబుల్స్ విశ్వవిద్యాలయం 104వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. గతేడాది నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడును ప్రస్తావిస్తూ వైట్ కాలర్ ఉగ్రవాదంపై ఆవేదన వ్యక్తం చేశారు. జ్ఞానంతో పాటు విలువలు, నైతికత ఎంత అవసరమో ఆ ఘటన తెలియజేస్తుందని చెప్పారు. రోగులకు ప్రిస్క్రిప్షన్‌పై '%=శ%' అని రాసే వైద్యుల చేతుల్లో '%=ణశ%' ఉండటం దురదృష్టకరమని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. మరోవైపు దేశంలోని డిఫెన్స్ స్టార్టప్‌లు అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నాయని ఈ సందరభ్రేగా రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. రాబోయే 15 నుంచి 20 ఏళ్లలో ఆయుధాల తయారీలో భారత్ పూర్తి స్వయం సమృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైట్-కాలర్ ఉగ్రవాదం అనే ఆందోళనకరమైన ధోరణి ఈ రోజు దేశంలో పెరుగుతోంది. అత్యంత విద్యావంతులైన వారిలో కొందరు సమాజానికి, దేశానికి వ్యతిరేకంగా పని చేస్తున్నారు. మీరు చూశారు. ఢిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరిగింది. అది చేసింది ఎవరు ఓ వైద్యుడు. రోగులకు ప్రిస్క్రిప్షన్ పైన ఆర్ఎక్స్ రాసిన తర్వాత

మిగతా 4లో..



## కేఎల్ఆర్ స్కూల్ బస్ బోల్తా

### 60 మంది విద్యార్థులకు గాయాలు

**టి మీడియా, జనవరి 2, అశ్వాపురం:**
ఓవైపు రోడ్డు ప్రమాదాల నివారణ పై ఆర్టీఏ అధికారులు భద్రతా వారోత్సవాల పేరిట హడావుడి చేస్తుండగా, పాల్వంచకు చెందిన కేఎల్ఆర్ ప్రైవేట్ కళాశాల యాజమాన్యం బస్సు మణుగూరు నుండి పాల్వంచకు తీసుకు వెళ్తున్న క్రమంలో శుక్రవారం ఉదయం మండల పరిధిలోని మొండి కుంట గ్రామానికి సమీపంలోని సాయి

మిగతా 4లో..

## లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత బర్సే దేవా



**టి మీడియా, జనవరి 2, హైదరాబాద్ బ్యూరో:**
మావోయిస్టు ఉద్యమానికి మరో కీలక ఎదురుదెబ్బగా భావిస్తున్న ఒక పరిణామంలో, మావోయిస్టుల అత్యంత ప్రమాదకరమైన సైనిక విభాగంగా పరిగణించబడే పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) అగ్రనేత బర్సే దేవా తెలంగాణ డీజీపీ బి.శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. మరో 15 మంది మావోయిస్టులతో కలిసి బర్సే దేవా శుక్రవారం లొంగిపోయారు. మావోయిస్టు సైనిక సోపానక్రమంలో కీలక వ్యక్తిగా చాలా కాలంగా పని చేసిన బర్సే దేవా, దండకారణ్య అటవీ ప్రాంతంలో జరిగిన అనేక ప్రాణాంతక మెరుపుదాడుల వెనుక సూత్రధారిగా ఉన్నారు. బార్సే దేవా లొంగిపోవడం భద్రతా దళాలకు ఒక పెద్ద వ్యూహాత్మక విజయంగా పరిగణించబడుతోంది, ఎందుకంటే అతను నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) పార్టీ అత్యంత ఉన్నత పోరాట విభాగానికి నాయకత్వం వహించాడు. హిడ్మా ఎన్ కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీలో బర్సే దేవా కీలకంగా ఉన్నారు. మావోయిస్టు పార్టీ సాయిధ బలగాల వ్యవహారాలు చూస్తున్న బర్సే హిడ్మా ఇద్దరు ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోని పువర్తి గ్రామానికి చెందినవారు. మావోయిస్టులకు ఆయుధాల సరఫరాలో కీలకపాత్ర పోషించిన దేవా జనజీవన స్రవంతిలో చేరాలని నిర?యించుకొని, గురువారం తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు నుంచి తన బృందాన్ని పోలీసులు తీసుకొచ్చారు. శనివారంమీడియాకు వివరాలు వెల్లడించనున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిని తమ పునరావాస విధానాలకు లభించిన ధృవీకరణగా పేర్కొంటూ, ఇతర మావోయిస్టు సభ్యులు కూడా ఇదే బాటలో నడిచి, హింసను విడిచిపెట్టి పౌర సమాజంలో శాంతియుత జీవితాన్ని గడపాలని కోరింది. 2025లో తెలంగాణలో 509 మంది మావోయిస్టు కార్యకర్తలు లొంగిపోయారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస విధానం కింద, బార్సే దేవకు తక్షణ ఆర్థిక సహాయం, వైద్య సంరక్షణ, పౌర సమాజంలోకి తిరిగి కలవడానికి మద్దతు లభిస్తుంది. పార్టీ నుండి వైదొలిగినందుకు ప్రతీకారం తీర్చుకుంటారనే భయంతో చాలా మంది కార్యకర్తలు ఉన్నారని పేర్కొంటూ, పోలీసులు అతని భద్రతకు హామీ ఇచ్చారు.

## ఇసుక అక్రమ రవాణాలో యువత

2లో..

## ఇసుక అక్రమ రవాణాలో యువత

వచ్చే డబ్బులతో చెడు అలవాట్లకు బానిస

2లో..

# ఇసుక అక్రమ రవాణాలో యువత

- వచ్చే డబ్బులతో చెడు అలవాట్లకు బానిస

**టి మీడియా, డిసెంబర్ 2,సూర్యాపేట :**

యువత బలహీనతను ఇసుక మాఫియా సొమ్ము చేసుకుంటోంది. డబ్బుల ఆశ చూపెట్టి యువతతో రాత్రివేళ ఇసుక తవ్వకాలు చేయిస్తున్నారు. వారంతా రాత్రి పని చేస్తే వచ్చిన డబ్బులతో పగటి వేళ జల్సాలకు అలవాటు పడుతున్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తును ఆగం చేసుకుంటున్నారు. ఇసుక మాఫియా ఆగడాలతో యువత భవిత అంధకారంలోకి వెళ్తుంది. ఇది అంతా దగ్గర ఉండి చూస్తున్న ఏమీ చేయలేక గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కాసులు దండుకొంటున్న ట్రాక్టర్ యజమానులు**

సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన ఓ యువకుడు ఇటీవల పాలేరు వాగులో ఇసుకను ట్రాక్టర్‌లో లోడ్ చేసేందుకు వెళ్లి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అతడి కాలుకు తీవ్ర గాయం కావడంతో ఇంక మంచానికే పరిమితమయ్యాడు. పేద కుటుంబానికి చెందిన సదరు యువకుడి కుటుంబ పరిస్థితి దయనీయంగా ఉందని గ్రామస్థులు వాపోతున్నారు. కానీ వీరితో కాసులు దండుకొంటున్న ట్రాక్టర్ యజమానులు కనీసం ఆదుకొనే ప్రయత్నం చేయడం లేదు.

**100కు ఫోన్? చేసినా ఎలాంటి మార్పూ లేదు**

భారీ లోడ్‌లతో వెళుతున్న ట్రాక్టర్ల కారణంగా గ్రామ రోడ్లు ధ్వంసమై గుంతలుగా దర్శనమిస్తున్నాయి. రాత్రుల్లో ఇష్టానుసారంగా ఇసుక రవాణా చేస్తున్నా మైనింగ్, పోలీస్‌శాఖ అధికారులు స్పందించడం లేదు. పలుమార్లు డయల్ 100కు ఫోన్ చేసినా ఎలాంటి చర్యలు లేకపోగా కొందరు పోలీస్ సిబ్బంది ఫోన్ చేసిన వారి వివరాలు ఇసుకాసురులకు చేరవేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పాలేరు వాగు ఏటి పరిసరాల రైతులైతే ఏకంగా స్వార్థంగా ఆలోచించి ఇసుక అక్రమ రవాణా కోసం తమ పొలాల గుండా బాటలు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.



**బాల్యంలోనే చదువుకు దూరం**

కళాశాలలకు వెళ్లాల్సిన యువత ఇసుక లోడింగ్‌తో సులభంగా డబ్బులు సంపాదించవచ్చన్న ఆశతో చదువును మధ్యలోనే మానేస్తున్నారు. ఇసుక లోడింగ్‌కు వెళ్లే క్రమంలో చిన్న వయస్సులోనే మద్యం, ఇతర చెడు అలవాట్లకు బానిసలవుతున్నారని గ్రామస్థులు వాపోతున్నారు.

**ఎటొచ్చి నష్టపోయేది వారే**

దొంగతనంగా ఇసుక తవ్వకాలు చేసే సమయంలో అధికారులు వచ్చి పట్టుకున్నా, వాళ్లకు రోజు కూలీ కోసం వచ్చే కూలీలు దొరుకుతారు కానీ, వారి వెనుక ఉండి ఈ దందాను నడుపుతున్న బడా నేతలు దొరకరు. అంతేకాకుండా వారికున్న పలుకుబడితో చాలా తెలికగా ఇందులోంచి బయటపడుతున్నారు. కానీ, ఆ కూలీలు మాత్రం కొన్ని రోజులు జైలులో శిక్ష అనుభవించాల్సి వస్తోంది. ఈ క్రమంలో వారి కుటుంబం మనుగడ కోసం మరిన్ని తప్పుడు పనులు చేసేందుకు సిద్ధం అవుతున్నారు.

**క్రమం తప్పకుండా కమీషన్లు**

పెట్టుబడి లేకుండా ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తూ ప్రతి నెలా రూ.లక్షలు జేబులో వేసుకుంటున్న అక్రమార్కుల నుంచి క్రమం తప్పకుండా కమీషన్లు అందుతుండటంతో దందాపై ఎవరు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వానికి రావాల్సిన మొత్తం అక్రమార్కుల చేతుల్లోకి వెళ్తోందని కొందరు అంటున్నారు.

# తిరుమలలో పోటెత్తిన భక్తులు

- సామాన్యులకు వైకుంఠ ద్వార దర్శనం

**టీ మీడియా ,జనవరి 2 ,తిరుమల :**



శ్రీవేంకటేశ్వరస్వామి వైకుంఠ ద్వార దర్శనం ప్రశాంతంగా సాగుతోంది. మొదటి 3 రోజులు ఎస్ఎస్‌డీ టోకెన్లు కలిగిన వారికి ప్రాధాన్యతనిచ్చిన టీటీడీ ఈ రోజు నుంచి నేరుగా వచ్చిన భక్తులను అనుమతిస్తోంది. వేకువజామున తిరుప్పావై సేవ అనంతరం సర్వదర్శనాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు. ఆక్టోపస్ భవనం పాయింట్ నుంచి నారాయణగిరి ఉద్యానవనంలోని క్యూలైన్ల ద్వారా భక్తులను వైకుంఠం క్యూకాంప్లెక్స్-2 లోని కంపార్ట్‌మెంట్లకు తరలివస్తున్నారు.ఎలాంటి టోకెన్లు లేకుండా వైకుంఠద్వార దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకొనేందుకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ సీవీఎస్ఓ మురళీకృష్? తెలిపారు. పాచికాల్వ గంగమ్మ ఆలయం నుంచి నారాయణగిరి ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన షెడ్ల వరకు దాదాపు రెండున్నర కిలోమీటర్ల మేర ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశామని అన్నారు. తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో ఉంటూ వైకుంఠ ద్వార సర్వదర్శనానికి వెళ్లాలనుకొనే భక్తులను క్యూలైన్ ప్రారంభ ప్రాంతానికి ఉచిత బస్సుల ద్వారా తరలిస్తున్నట్లు తెలిపారు. అన్నప్రసాదాలు, పాలు, నీళ్లు వంటి పానీయాలను నిరంతరం భక్తులకు అందిస్తూ దర్శనానికి అవకాశం కల్పిస్తామని సీవీఎస్ఓ వెల్లడించారు.

**రూ.20 లక్షల విరాళం** టీటీడీ ఆధ్వర్యంలోని ట్రస్టులకు నిన్న (శుక్రవారం) రూ.20 లక్షల విరాళం అందింది. హైదరాబాద్‌కు చెందిన రైడాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో వంగల హర్షవర్ధన్.. శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ రూ.10 లక్షలు విరాళంగా అందించారు. గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ డైరెక్టర్ నేలబొట్ల శుభ సౌజన్య శ్రీ బాలాజీ ఆరోగ్యం వరప్రసాదిని స్కీంనకు రూ.10 లక్షలు అందజేశారు. ఈ మేరకు రూ. 20 లక్షల డీడీలను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు ఆ సంస్థల ప్రతినిధుల తరుఫున తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ అందజేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిపై అచంచలమైన భక్తితో టీటీడీ ట్రస్టులకు భక్తులు విరాళాలు అందించడం పట్ల బీఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.తిరుమాడ వీధుల్లో స్వర? రథోత్సవం: అదేవిధంగా ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా దర్శించుకున్నారు. 10 రోజుల పాటు కొనసాగే ఈ దర్శన భాగ్యం మంగళవారం గోవిందనామ స్మరణల మధ్య ప్రారంభమైంది. సోమవారం అర్ధరాత్రి దాటాక 12.05 గంటలకు టీటీడీ అధికారులు, అర్చకులు శ్రీవారి ఆలయం తెరచి, మూలమూర్తికి ధనుర్మాస కైంకర్యాలు పూర్తిచేశారు.అనంతరం వీవీఐపీలు, వీఐపీలకు వైకుంఠ ద్వారం మీదుగా దర్శనాలు ప్రారంభించారు. ఉదయం 7.20 గంటలకు ఈ-డిప్‌లో టోకెన్లు పొందిన భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ పర్వదినం సందర్భంగా తిరుమాడ వీధుల్లో స్వర? రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివార్లకు రథరంగ డోలోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు, భక్తులు రథాన్ని లాగారు.

# క్యాన్సర్ పేషెంట్లకు రెండు లక్షల అందజేత

- దురలవాట్లకు దూరంగా ఉండాలని జగ్గారెడ్డి పిలుపు

**టి మీడియా, జనవరి 2, సంగారెడ్డి:**



సంగారెడ్డి నియోజకవర్గంలో క్యాన్సర్ బారిన పడిన నిరుపేదలకు జగ్గారెడ్డి తన సహాయాన్ని కొనసాగిస్తున్నారు. గతంలో క్యాన్సర్ బారిన పడ్డ వ్యక్తులకు చికిత్స కోసం లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసిన విషయం తెల్సిందే. తాజాగా క్యాన్సర్ తో బాధ పడుతున్న మరో ఆరుగురికి జగ్గారెడ్డి రెండు లక్షల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా గుట్కా నమలడం కారణంగా అనారోగ్యం భారిన పడ్డ క్యాన్సర్ పేషంట్ పట్ల కాస్త ఆగ్రహం వ్యక్తంచేశారు. గుట్కా, సిగరెట్ తాగడం వంటి దురలవాట్ల కారణంగా క్యాన్సర్ బారిన పడి మీ కుటుంబాలకు అన్యాయం చేయొద్దని హితవు పలికారు. దురలవాట్ల కు దూరంగా ఉండి ఆరోగ్యంగా జీవించాలని ప్రజలను కోరారు.

# కేసీఆర్ అసెంబ్లీకి రావాలి

- శాసన మండలి ఆవరణలో కవిత ఇష్టాగోష్ఠి'

**టి మీడియా, జనవరి 2, , హైదరాబాద్ బ్యూరో:**

ముఖ్యమంత్రి రేవంత్ ?రెడ్డిని ఒక్కసారి కాదు, రెండుసార్లు ఉరేయాలని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్?ను ఉరితీయాలని రేవంత్? అనడం సరికాదన్నారు. ఉద్యమకారుడిని ఉరితీయాలని అంటే రక్తం మరుగుతోందని వ్యాఖ్యానించారు. రాజీనామా ఆమోదం కోరేందుకు శాసనమండలికి వచ్చిన కవిత, శాసనమండలి ఆవరణలో ఇష్టాగోష్ఠి'గా మాట్లాడారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ ?రెడ్డి, బీఆర్?ఎస్? పార్టీపై ఘాటైన విమర్శలు చేశారు.అసెంబ్లీ సమావేశాల్లో క ృష్? జలాలపై కేసీఆర్ మాట్లాడి అధికార పార్టీ నోరు మూయించాలని కవిత పేర్కొన్నారు. బీఆర్?ఎస్? మనుగడ కొనసాగాలంటే కేసీఆర్? అసెంబ్లీకి రావాలన్నారు. నదీ జలాల అంశాన్ని పిల్లకాకుల మీద వదిలేయవద్దన్నారు. బీఆర్?ఎస్? బబుల్? షటర్లకే డిప్యూటీ ఫ్లోర్? లీడర్? పదవులు ఇచ్చారని విమర్శించారు.

**ఆర్థిక శాఖలో ఒక్క ఫైల్? 9 నెలలు పెండింగ్?**

ఆర్థిక శాఖలో ఒక్క ఫైల్ 9 నెలలు పెండింగ్?లో ఉందని కవిత ఆరోపించారు. వీళ్ల చేతకాని తనం కప్పిపుచ్చుకోవడానికి బీఆర్?ఎస్?పై నింద వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్మనెంట్?గా ఆంధ్ర నాయకులు తెలంగాణ నీళ్లు ఎత్తుకెళ్లాలని అనుకుంటున్నారని తెలిపారు. ఆంధ్ర నేతలకు ఉన్న ఐక్యత తెలంగాణలో లేదని విమర్శించారు. అలాగే రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందన్నారు. జీహెచ్?ఎంసీలో డీ లిమిటేషన్? సరిగ్గా జరగలేదన్న ఆమె, కేసీఆర్? అసెంబ్లీలో మాట్లాడితే ఆయనను ఎదుర్కొనే వాళ్లు ఉండరని స్పష్టం చేశారు.



**కవిత మాటలను ఖండించిన మంత్రి కోమటిరెడ్డి**

మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డిపై కవిత చేసిన వ్యాఖ్యలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖండించారు. కేసీఆర్ కవితను పార్టీ నుంచి సస్పెండ్? చేస్తే, ఊరూరా తిరుగుతున్నారని విమర్శించారు. కవిత బీఆర్?ఎస్?లో ఉన్నారా లేక బయట ఉన్నారా? లేకపోతే వేరే పార్టీలో ఉన్నారా అనేది స్పష్టం చేయాలని నిలదీశారు. తన తండ్రి మీద సీఎం రేవంత్? చేసిన వ్యాఖ్యలపై స్పందించిన కవిత, మరి హరీశ్?రావు మీద చేసిన వ్యాఖ్యలపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఈ తతంగం అంతా చూస్తే కేసీఆర్? వదిలిన బాణం కవితగా అనిపిస్తోందన్నారు. కేసీఆర్?కు దగ్గరగా ఉన్న నాయకులు అందరినీ దూరం చేసేందుకు విమర్శలు చేస్తున్నట్లు కనిపిస్తుందని వివరించారు.

**హరీశ్?రావును ప్రశ్నిస్తే ఎందుకు మౌనం**

కేసీఆర్?ను ఉరితీసినా తప్పు లేదన్న దానికి రక్తం మరిగిపోయిందన్న కవిత, మరి కేటీఆర్?, హరీశ్?రావులను ఉరి తీసినా తప్పు లేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. కవిత బీఆర్?ఎస్? నేతలందరినీ కోట్ల రూపాయలు దోచుకున్నారని విమర్శిస్తున్నారని గుర్తు చేశారు. కేసీఆర్? సభకు రోజూ వస్తే బీఆర్?ఎస్ పుంజుకుంటుందని కవిత అంటున్నారని, మరి ఆమె బీఆర్?ఎస్?లోనే ఉన్నారా అనే అనుమానం కలుగుతుందని అన్నారు.కేసీఆర్?ను తిడితే వస్తున్న కోసం హరీశ్?రావును తిడితే కవితకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కవిత కన్ఫ్యూజన్?లో ఉంటూ జనాలను కన్ఫ్యూజ్? చేస్తుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్?ఎస్? చేసింది తప్పు అని ఒప్పుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. బీఆర్?ఎస్? హయాంలో నల్గొండ మంత్రి జిల్లాకు చేసిన అన్యాయంపై కవిత ప్రశ్నించాలన్నారు.

# ఆపదలో ఆదుకున్న స్నేహితులు

**టీ,మీడియా,జనవరి 2, ఎండపల్లి:**



కొత్తపేటమానవ సంబంధాలలో స్నేహంఅత్యంత ˇవిలువైనది. కష్టకాలంలో స్నేహితులు తోడుగానిల బడడంమా నవత్వానికి నిదర్శనం. తాజాగా, ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన 2007-08 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు తమ పూర్వ సహచరుడికి అత్యవసర ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు.కొత్తపేట గ్రామానికి చెందిన పెద్ది క ృష? తీవ్రమైన ఆరోగ్య సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. చికిత్స ఖర్చులు అధికంగా ఉండటంతో క ృష? కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది.విషయం తెలుసుకున్న అతని పూర్వ స్నేహితులు (200708పదవతరగతిబ్యాచ్)చలించిపోయారు.కష్ట సమయంలో తమ స్నేహితుడికి అండగా నిలబడడంతమబాధ్యతగా భావించిన ఆ బ్యాచ్ సభ్యులు,అందరూ కలిసి తమ వంతు సహాయంగా రూ. 10,000/- (పదివేలరూపాయలు)ఆర్థిక సహాయాన్నితనకుటుంబానిక ి అందించారు.సహాయం అందించినస్నేహితులు మాట్లాడుతూ...చిన్నసహాయంఅయినా ఒకప్రాణాన్నినిల బెట్టేశక్తిగామా రుతుందనిపే ర్కన్నారు. తమస్నేహితుడుక ృష?త్వరగా కోలుకోవాలని, ఆరోగ్యంగా ఇంటికితిరిగిరావాలని వారుమనసూర్తిగాప్రార్థించారు. ఆపదలో ఉన్న తమ స్నేహితుడికి తోడుగానిలిచినఈబ్యాచ్స భ్యులచర్యఅందరిప్రశంసలు అందుకుంటోంది .తమ పూర్వ సహచరుడి పట్ల వారు చూపిన ఈ మానవత్వం ఇతరులకు ఆదర్శప్రాయం.

# విదేశీ చదువులకు ఆర్థిక అండ కావాలా..?

- ఈ నెల 20లోపు అప్లై చేసుకోండి

**టి మీడియా, జనవరి 2, హైదరాబాద్ బ్యూరో :**



ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులు చదువుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక పథకం అమలు చేస్తోంది. అల్ప సంఖ్యాకులు, షెడ్యూల్డ కులాలు, గిరిజనులు, వెనుకబడిన తరగతులకు చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రతిభ ఉన్న వారికి పేదరికం అడ్డు కారాదన్న ఉద్దేశంతో వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులను ప్రోత్సహిస్తోంది. అర్హత, ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం ప్రారంభించింది.

**పలు దేశాలకు వెళ్లేందుకు**

షెడ్యూల్డ కులాలు, మైనార్టీల్లో ముస్లింలు, క్రైస్తవులు, సిక్కు, జైన, బౌద్ధ, పార్శీలు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల విద్యార్థులు అర్హులు. వయసు 35 ఏళ్లకు మించరాదు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్షల్లోపు మాత్రమే ఉండాలి. డిగ్రీ, ఇంజినీరింగ్‌లో మెరుగైన మార్కులు సాధించాలి. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణ.ఈపాస్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలి. అయితే దరఖాస్తు స్వీకరణ గడువు జనవరి 20తో ముగియనుంది. అమెరికా, ఆస్ట్రేలియా, యూకే, కెనడా, సింగపూర్, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్, ఫ్రాన్స్, న్యూజిలాండ్‌లోని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల్లో 1 జులై 2025 నుంచి 31 డిసెంబర్ 2025 వరకు పోస్టు గ్రాడ్యుయేట్ లేదంటే పీహెచ్‌డీ అధ్యయనంలో ప్రవేశం పొంది ఉండాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అర్హతలుండాలి. దరఖాస్తు చేసిన హార్డ్ ప్రతిని ఆయా సంక్షేమ శాఖల అధికారులకు అందించాలి.

**జత చేయాల్సినవి :**

పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్ ధ్రువపత్రాలు.ఆదాయ, నివాస, కుల ధ్రువీకరణ పత్రాలు.

పాస్‌పోర్టు, వీసా, విశ్వవిద్యాలయం అనుమతి పొందిన ప్రతి జీఆర్ఈ, జీమాట్, టోఫెల్, ఈఎస్ఎల్‌టీసీ అర్హత ప్రతి, బ్యాంక్ ఖాతా వివరాలు.

**పేద వారి కల నిజం చేసేందుకు**

2016 నుంచి పథకం సద్వినియోగం చేసుకున్న అభ్యర్థులు 24 మంది మైనార్టీలు, 14 మంది ఎస్సీలు, 8 మంది ఎస్టీలు ఉన్నారు. విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనే కోరిక ఉన్న వారికి ఇది ఒక మంచి అవకాశం. చదవాలని ఉండి, అందుకు కావాల్సిన ఆర్థిక స్తోమత లేక చాలా మంది తమ కలలను వదులుకుంటారు. ఈ విషయాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించి విదేశాలలో విద్యనభ్యసించడం కోసం పంపేందుకు ఈ నిర?యం తీసుకుంది. మీరు అర్హత కలిగి ఉండి, ఈ వెబ్?సైట్?లో దరఖాస్తు చేసుకుంటే విదేశాల్లో చదవాలి అనుకునే వారి కల నెరవేరుతుంది. అసక్తి ఉన్న వారు ఈ నెల 20లోపు అప్లై చేసుకోవాలి.

**తెలంగాణ ఈ-పాస్? :**

తెలంగాణ ఎలక్ట్రానిక్? పేమెంట్ అండ్ అప్లికేషన్? సిస్టమ్? ఆఫ్? స్కాలర్?షిప్స్? (తెలంగాణ ఈ-పాస్) అనేది రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే అధికారిక? పోర్టల్. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులకు స్కాలర్?షిప్? సదుపాయం కల్పించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పోర్టల్ ద్వారా విద్యార్థులు ఆఫీసులకు వెళ్లకుండానే ఎక్కడి నుంచి అయినా ఆన్?లైన్?లో అప్లికేషన్?లను సమర్పించవచ్చు. వివిధ రకాల ఫీజులతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రిజర్వ్?డ్ కోటాకు చెందిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం ఈ కార్యక్రమం ప్రాథమిక ఉద్దేశం.

# ఎస్పీ నుండి సీనియర్ ఎస్పీగా పదోన్నతి

**టీ మీడియా, జనవరి 2, నిర్మల్:**



జిల్లా ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ జి జానకి షర్మిలాను సీనియర్ ఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం పలువురు ఉన్నతాధికారులు సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రజాభద్రత పోలీసు వ్యవస్థలో చేపట్టిన సమర్థవంతమైన చర్యలను ప్రశంసిస్తూ భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ విధానాన్ని కొనసాగిస్తూ నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత వినియోగిస్తామని పేర్కొన్నారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో ఆరోగ్య పోషణ కార్యక్రమం

**టీ మీడియా, జనవరి 2,చిన్నంబావి :**



మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆరోగ్య పోషణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు, బాలింతలకు, చిన్నారుల,కు ఒక పూట భోజనం అందించడంతో పాటు, ఇంటికి తీసుకెళ్లే రేషన్ రూపంలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్ బి. గోవిందమ్మ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు శ్రీమంతం చేశారు. గర్భిణీలు తప్పనిసరిగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే చిన్నారుల ఎదుగుదల కోసం పౌష్టికాహారం ఎంత ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎం. నరేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, పనితీరును సమీక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన%శీ% పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం గర్భిణులు, శిశువుల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే లక్ష్మయ్య, ఉప సర్పంచ్ ఎం నరేష్ యాదవ్, అంగన్‌వాడీ టీచర్లు బి. గోవిందమ్మ, అరుణ, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సమస్యలపై బిఆర్ఎస్ ధర్నా

**టీ మీడియా జనవరి 2 ,పెబ్బేరు :**



శుక్రవారంపెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం సుభాష్ చౌరస్తా వనపర్తి రోడ్డులో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి బి ఆర్ ఎస్ పెబ్బేరు మండల అధ్యక్షులు వనం రాములు యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది పెబ్బేరు పట్టణంలో నిధులు ఉన్న ఆగిపోయిన పనులను వెంటనే చేపట్టాలని పెబ్బేరు నుండి వనపర్తి పోవు బీటీ రోడ్డు డ్రైనేజీ సెంటర్ లైటింగ్ కరెంటు స్తంభాల సెట్టింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి వనపర్తి రోడ్డు విస్తరణలో కోల్పోయిన లబ్ధిదారులకు వెంటనే ఇండ్ల పట్టాలు ఇవ్వాలి లేదా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి విలేకరుల కాలనీ నుండి వనపర్తి రోడ్డు వరకు గల 6 ఎకరాల 30 గుంటలలో లేఔట్ డెవలప్ మెంట్ చేసి రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్లాట్ల పట్టాలు పంపిణీ చేయాలి పాత ఎన్ హెచ్ 7 సుంకులమ్మ గుడి దగ్గర కల్వర్టు మరియు బిటి రోడ్డు పనులు చేపట్టాలి కొల్లాపూర్ కమాన్ అంబేద్కర్ చౌరస్తా నుండి వేణుగోపాల స్వామి దేవాలయం వరకు సెంట్రల్ లైటింగ్ మరియు రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ మరియు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లకు అగ్రిమెంట్ అయిన పనులను వెంటనే చేపట్టాలి అమ ృత్2 లో ఆగిపోయిన పనులను వెంటనే ప్రారంభించాలి మున్సిపల్ క్రీడా మైదానాన్ని వాడుకలోకి తేవాలి ఆగిపోయిన మున్సిపల్ వాహనాలను వెంటనే వాడుకలోకి తేవాలి ఆగిపోయిన మున్సిపల్ ఫిల్టర్ వాటర్ ప్లాంట్లను రిపేర్ చేసి వెంటనే వాడుకులోకి తేవాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**టీ మీడియా ,జనవరి 2 ,పెబ్బేరు:**



శుక్రవారంపెబ్బేరు పట్టణ మున్సిపాలిటీ కి చెందిన నరేందర్ రెడ్డి గత వారం రోజుల క్రితం ఆకస్మికంగా మరణించారు ఇట్టి విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అదే పట్టణానికి చెందిన మురళీధర్ రెడ్డి బోయ బాలరా%శీ% ఆరోగ్యం బాగలేనందున వారి నివాసాలకు వెళ్లి పరామర్శించిన మాజీ మంత్రి వెంటపట్టణ మండల అధ్యక్షులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణంలో అలసత్వం..

- మండల అభివృద్ధి అధికారి, పిఆర్ ఏఈ నిర్లక్ష్యం బహిర్గతం.

**టీ మీడియా,జనవరి02, సింగరేణి (కారేపల్లి):**




ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రతీకగా ఉండాల్సిన మోడల్ హౌస్ నిర్మాణం బేస్మెంట్ దశకే పరిమితమై నిలిచిపోవడం అధికార యంత్రాంగ వైఫల్యాన్ని ఎండగడుతోంది. మోడల్ హౌస్ నిర్మాణ బాధ్యత వహించిన పిఆర్ ఏఈ - ఎంపీడీవో పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిధులు, అనుమతులు అందుబాటులో ఉన్నప్పటికీ పనులు పూర్తి చేయడంలో ఘోర నిర్లక్ష్యం చూపారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవైపు లబ్ధిదారులు స్వయంక ృషితో ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసుకుని గ ృహప్రవేశాలు చేస్తుంటే, మరోవైపు మోడల్ హౌస్ అర్థాంతరంగా ఆగిపోవడం ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగిస్తోంది.మోడల్ హౌస్ నిర్మాణంలో పిఆర్ ఏఈ- ఎంపీడీవోల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోందని, పర్యవేక్షణ లోపంతో పనులు నిలిచిపోయాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# సర్పంచ్ రాందాస్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా,జనవరి 02, సింగరేణి (కారేపల్లి):**



మండల పరిధిలోని సూర్యతండా గ్రామ సర్పంచ్ బానోత్ రాందాస్ ను వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ శుక్రవారం పరామర్శించారు. ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నా రాందాస్ ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా స్థానిక నాయకులతో ఆప్యాయంగా పలకరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మండల నాయకులు అజ్మీర వీరన్న, వార్డు సభ్యులు చందవత్ హరిదాస్, నాయకులు భూక్య రాంకిషోర్, జర్పుల ప్రసాద్, గుగులోత్ హారు, భూక్య రాములు, బాణోత్ కోటియా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగ మంచు

- **వాహనదారులు తీవ్ర ఇబ్బందులు**

**టి మీడియా, జనవరి 2, అమరావతి బ్యూరో:**

రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతోంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావాలంటే వణికిపోతున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలనే వ్యత్యాసం లేకుండా కనిష‘ ఉష్ో?గ్రతలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లోనైతే ఉష్ో?గ్రతలు మరీ దారుణంగా పడిపోతున్నాయి. రాష్ట్ర ప్రజలను చలి గజగజలాడిస్తోంది. పొగ మంచు కమ్మేసి వాతావరణమంతా శ్వేతమయంగా మారింది. మంచు ఎక్కువగా కురుస్తుండడంతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రహదారులను మంచు దుప్పటి కప్పేసింది. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి తీవ్రత అధికంగా ఉండడం వల్ల వ ృద్ధులు, చిన్నారులు, దీరకాల వ్యాధిగ్రస్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరూ చలి మంటలు వేసుకుని ఉపశమనం పొందుతున్నారు. దట్టంగా అలుముకున్న పొగమంచు: బాపట్లజిల్లా చీరాల, పర్చూరు నియోజకవర్గాలను మంచు దుప్పటి కప్పేసింది. దీంతో వాహనాలదారులు లైట్లు వేసుకుని ప్రయాణాలు సాగిస్తున్నారు. చీరాల, వేటపాలెం, చినగంజాం, పర్చూరు, మార్టూరు ప్రాంతాల్లో పొగమంచు దట్టంగా అలుముకుంది. దీరకాలిక వ్యాధులు ఉన్నవారు, చిన్నారులు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ప్రయాణం సాగాలంటే వాహనాల హెడ్? లైట్లు వెళ్లాల్సిందే, లేదంటే ప్రమాదమే. ఒంగోలు-కత్తిపూడి జాతీయ రహదారిపై మంచు ఆవహించటంతో వాహనాలు నెమ్మదిగా వెళుతున్నాయి. రైళ్లు కూడా నిదానంగా వెళు తున్నాయి.



**వాహనదారులకు ఇబ్బందులు**

ప్రకాశం జిల్లా అద్దంకి పట్టణంలో ఉదయం 7 గంటల సమయంలోనూ మంచుపొరలు తొలగలేదు. అద్దంకి పట్టణం, గుండా నామ్ రహదారిపై విపరీతమైన పొగ మంచు ఉండటంతో వాహనదారుల అవస్థలు అన్నీ ఇన్నీ కాదు. ఈ రహదారిపై నిత్యం భారీ వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. పొగ మంచు దట్టంగా ఆవరించటంతో ఎదురుగా వచ్చే వాహనానికి హెడ్?లైట్లు ఏమాత్రం కనిపించడం లేదు. దగ్గరగా వచ్చే వరకు ద్విచక్ర వాహనాలు కనపడకపోవటంతో భారీ వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు.

**రాకపోకలకు అంతరాయం**

శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా దట్టమైన పొగ మంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పొగ మంచు ప్రభావంతో వాహనాలు రహదారులపై నిలిచిపోతున్నాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఉదయం 9 గంటల వరకు మంచు తీవ్రత తగ్గకపోవడంతో జనజీవనం స్తంభించింది.

**జాగ్రత్తలు పాటించాలి**

శీతల పదార్థాలకు దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వేడిగా ఉండే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. గోరు వెచ్చటి నీరు తాగితే మంచిది. మంచులో ఉదయం, రాత్రులు తిరగటం తగ్గించాలి. అవసరమైనపుడు ఉన్ని దుస్తులు, స్వెట్టర్లు, మాస్కులు ధరించాలి. చలికాలంలో తక్కువ మోతాదులో నీరు తీసుకోవడం మంచిది కాదు. దీని వల్ల పలు అనార్యోగ సమస్యలు వస్తాయి. ఎక్కువ నీరు తీసుకోవడం వల్ల లోపల పేరుకుపోయిన కఫం బయటకు వస్తుంది. న్యూమోనియా రాకుండా ఉండేందుకు చిన్నారులు, పెద్దలు టీకాలు వేయించుకోవాలి. శ్వాస సమస్యలు ఉన్నవారు ఉదయం సమయంలో చల్లటి గాలికి వాకింగ్? చేయడం కొద్ది రోజులు తగ్గించాలి అని వైద్యులు చెబుతున్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

రాష్ట్రంలో చలి బాగా పెరిగింది. ఈ పరిస్థితుల్లో చిన్నారులు, వ ృద్ధులు మరింత అప్రమత్తంగా ఉండాలి. న్యూమోనియా వచ్చే ప్రమాదం ఉంది. దీనివల్ల జలుబు, దగ్గు, జ్వరం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బందులు ఎదురవుతాయి. శీతాకాలంలో జాగ్రత్తలు పాటించకుంటే రక్తనాళాలు గడ్డ కట్టే ప్రమాదం పొంచి ఉంది. తద్వారా గుండె, బ్రెయిన్ స్ట్రోక్‌లు వంటివి వచ్చే అవకాశం ఉంది. అనారోగ్యానికి గురైతే వెంటనే ఆసుపత్రిలో వెళ్లాలి. సరైన చికిత్స చేయించుకోవాలి. ఎల్లప్పుడూ పోషకాహారాన్నే తీసుకోవాలని, ఈ సీజన్లో లభించే పండ్లు తినాలని వైద్యులు సూచిస్తున్నారు.



## మున్సిపాలిటీ పై బీజేపీ జెండా

**టీ మీడియా , జనవరి 2, ఆత్మకూర్ :**

భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ మున్సిపల్ అధ్యక్షులు మండ్ల సురేష్ అధ్యక్షతన రాబోవు మున్సిపల్ ఎన్నికలపై సన్నాహక సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకోసం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని అందుకు అనుగుణంగా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల ద్వారా అభ్యర్థుల అభిప్రాయ సేకరణ చేశారు. ఆత్మకూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ లోపాకికారి ఒప్పందంలో భాగంగా బిజెపి పార్టీ ఎదుగుదలను చూసి ఓర్చుకోలేక ఆ పార్టీలో కొంతమంది మేధావులు బీజేపీ, టిఆర్ఎస్ పార్టీలు కలిసి పోటీ చేస్తునాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారనిమున్సిపల్ ఎలక్షన్ లో ఆత్మకూరు మున్సిపాలిటీలో పదికి పది వార్డులు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నారాయణ పేట జిల్లా ఉపాధ్యక్షుడు మెర్వ రాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి ఏ ఒక్క పార్టీతో పొత్తు పెట్టుకునే అవసరం లేదు గత 10 ఏళ్లలో బిఆర్ఎస్ పాలనలో ఆత్మకూరుకు జరిగిందేంలేదని ఆత్మకూర్ ప్రజలకు తెలుసు ఈమధ్య కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు లోపాకికారి ఒప్పందంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయి ఈ కాంగ్రెస్ బిఆర్ఎస్ పాలనలో ఆత్మకూర్ పెద్దగా అభివ ృద్ధి చెందింది లేదు ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీల పాలన వల్ల దినం దినం ఆత్మకూరు వెనుక పడడానికి ప్రధానంగా ఈ పార్టీలే కారణం అని తెలిపారు. ఆత్మకూర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అమ్మాపురం అశ్విన్ కుమార్ మాట్లాడుతూ గతంలో బీజేపీ పార్టీ కొద్దిలో చైర్మన్ స్థానాన్ని కోల్పోయామని ఈ సారి కచ్చితంగా మున్సిపల్ పై భారతీయ జనతా పార్టీ జెండా కచ్చితంగా పాతుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాన్సిల్ మెంబెర్ ఆంజనేయులు , కే ఆనంద్ , బోరెల్లి రాము, ఆత్మకూర్ మాజీ మండల అధ్యక్షులు విష? వర్ధన్ రెడ్డి , తమ్మలి విజయ్, వెంకటేష్ , శివశంకర్, బీజేవైఎం అధ్యక్షులు గుండాల శ్యామ్, జనరల్ సెక్రటరీలు ఏం ఏ సమ్మద్, పుల్లరి రమేష్, చంద్ర శేఖర్, సీనియర్ నాయకులు అనిల్ కుమార్ గౌడ్ , కొండాపురం రాము , మహేందర్ రెడ్డి , వడ్డే నరసింహ, నరేందర్, బాలక ృష?, లక్ష్మీకాంత్, 12భూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జ్ లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ యూరియా

**టీ మీడియా, జనవరి 2,చిన్నంబావి:**



చిన్నంబావి మండలంలోని రైతులకు యాసంగిలో సరిపడ్డ యూరియా అందుబాటులో ఉంటుందనీ రైతులు ఎలాంటి ఇబ్బంది పడవద్దు అని మండల వ్యవసాయ అధికారి ఏ నాగేశ్వర్ గౌడ్, అన్నారు. ఈ సందరరేగా మండలంలోని ఫర్టిలైజర్ షాప్ లో యూరియను తనిఖీ చేశారు. యూరియా ఎంత వరకు ఉన్నదని అని ఆరా తీశారు. యాసంగి పంటలకు సరిపడా యూరియా అందుబాటులో కలదు రైతులు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా మీ యొక్క పట్టాదారు పాసు బుక్కు. ఆధార్ కార్డు తీసుకెళ్లి యూరియా బస్తాలు తీసుకోగలరని తెలియజేశారు. యూరియా సరఫరా అనేది నిరంతర ప్రక్రియ యాసంగిలో సాగు చేస్తే పంటల విస్తీర?న్ని బట్టి మండలానికి 1850 మెట్రిక్ టన్నులు ఇవ్వడం జరిగింది. కనుక రైతులు సింగిల్ విండో సొసైటీలను ఆగ్రో సెంటర్స్, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపుల్లో, తీసుకోనగలరు. ఫర్టిలైజర్ డీలర్లు క ృత్రిమ కొరత స ృష్టిస్తే ఎఫ్‌సీఓ ఆర్డర్స్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడుతావని హెచ్చరించారు.

## ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శిగా వుల్లోజి రమేష్

**టీ మీడియా ,జనవరి 2, ఖమ్మం :**



టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కార్యవర్గ సమావేశం ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో జరిగింది ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే( టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ప్రకటించారు ఈ నూతన కమిటీలో అక్షర వీక్షణ తెలుగు దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పనిచేస్తున్న వుల్లోజి రమేష్ ను ఖమ్మం ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు ఈ సందరరేగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి గా ఎన్నుకున్నందుకు టియుడబ్ల్యూజే (టీజేఎఫ్)జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ కు ప్రధాన కార్యదర్శి చిర్రా రవి కి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కి ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు కి కోశాధికారి బిక్కి గోపి కి క ృతజ్ఞతలు తెలియజేశారు.



## రామచలం గుట్టపై లక్షదీపారాధన

**టీ మీడియా ,జనవరి 2,టేక్మాల్ ప్రతినిధి:**

టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామం లోని రామచలం కొండపై వెలసిన దివ్యక్షేత్రంమైన శ్రీ రామాలయ ఆలయం కొండ పై వెలసిన ప్రతి సంవత్సరం జనవరి రెండవ తేదీన నిర్వహించే లక్షదీపారాధన మహెూరీత్సవ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్ని శ్రీ ఆత్మనంద ఆశ్రమ పీఠాధిపతులు రాజయోగి వెంకటస్వామి దివ్య ఆశీస్సులతో ఇట్టి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది శ్రీ ఆత్మనంద ఆశ్రమంలో గత కొన్ని సంవత్సరాలుగా భక్తులు అలనా పాలన చూస్తు కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల పాలిట కొంగుబంగారమై వెలుగొలుతున్న వెల్పుగొండ గ్రామంలో వెలసిన దివ్యక్షేత్రం శ్రీ సీతారాముల క్షేత్రం వెలసిన రామలింగేశ్వరునికి శుక్రవారం పంచామ ృతములతో రుద్రాభిషేకం ఉదయం గణపతి పూజ గోపూజ గురు పూజ స్వస్తి వచనము అగ్ని ప్రతిష‘ శ్రీ రామ మూల మంత్రహవనము మన్యు సుక్త్యా యాగము హారతి నిర్వహిస్తారు. రాత్రి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లక్షదీపారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. స్వామివారి ఆశీర్వాదం తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారు. అన్నదాన కార్యక్రమం చేపడుతారు. రాత్రి భజన సంకీర్తనలతో ఆలయం కనువిందు చేస్తుంది.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- **బీఆర్ఎస్ నాయకులు నరేష్ చారి**

**టీ మీడియా ,జనవరి 2, టేక్మాల్ ప్రతినిధి:**



రైతు భరోసా నిధుల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయడం పట్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేష్ చారి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఏకకాలంలో రైతు భరోసా నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేష్ చారి మాట్లాడుతూ రైతు భరోసా విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తుందని ధ్వజమెత్తారు. కేసీఆర్ గారి హయాంలో రైతుబంధు నిధులు టంగుటంగు మని రైతుల ఖాతాలో పడేవని, కానీ రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం దశలవారీగా నామమాత్రపు నిధులను మాత్రమే విడుదల చేస్తూ రైతులను ఇబ్బందులపాలు చేస్తుందని విమర్శించారు

# మున్సిపాలిటీలో డీజిల్ దొంగలు

- **జీపీఆర్ఎస్ ఉంటే ఇట్టే సమాచారం**

**టి మీడియా,జనవరి 2, , హైదరాబాద్ బ్యూరో:**




ఇటీవల పుర, నగరపాలికల్లో వాహనాల వినియోగం పెరిగింది. దీనికోసం పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ఇతరత్రా పనుల కోసం రూ.15 లక్షల నుంచి రూ.80 లక్షల విలువైన ఆధునిక యంత్రాలను కొనుగోలు చేశారు. కార్పొరేషన్?లోని శానిటేషన్? విభాగంలో చెత్త తరలించడానికి ఆటో ట్రాలీలు, ట్రాక్టర్లు, వైకుంఠరథాలు, స్వీపింగ్? వాహనాలు, ల్యాడర్?, పొక్లెయిన్లు, బయో టాయ్?లెట్? బస్సులు ఉపయోగిస్తుంటారు. అందులో కొన్ని వాహనాలు పని చేయకపోవడంతో మూలన పడేస్తారు. ఇలా ఆ వాహనాల వినియోగం తగ్గితే ప్రతి నెల డీజిల్?, పెట్రోల్? ఖర్చులు తగ్గాలి. కానీ కొన్నిచోట్ల మాత్రం నెలకు రూ. లక్షలకు పైగా ఖర్చులు చూపిస్తూ డబ్బులు దండుకుంటున్నారు. వాహనాలకు, జనరేటర్లకు ఉపయోగించే పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లలో కొందరు వ్యక్తులు అక్రమాలకు పాల్పడుతున్నారు. డీజిల్ కొనుగోలు చేసి ఎక్కువ బిల్లులు రాయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రాష్ట్రంలోని కరీంనగర్?, రామగుండం కార్పొరేషన్?లలో ఏడాదికి లక్షలాది రూపాయలను కేవలం ఇంధనం కోసమే వెచ్చిస్తున్నారు. అక్కడ రెండు వాహనాలు తిరిగిన చోట నాలుగైదు రాసి ప్రజాధనం కొల్లగొడుతున్నారు.

**జీపీఆర్ఎస్ ఉంటే సులువుగా సమాచారం**

పుర, నగరపాలికల్లో నడిచే ప్రతి వాహనానికి జీపీఆర్?ఎస్?ను ఏర్పాటు చేస్తే ఆ వాహనం ఎక్కడికి వెళ్తుందనే సమాచారాన్ని ఇట్టే తెలుసుకునేందుకు అవకాశం ఉంది. అలాగే దీంతోపాటు రోజులో ఎన్ని కిలీమీటర్లు నడిచిందో సమాచారం లభిస్తుంది. ఇలా చేయడం వల్ల బిల్లుల చెల్లింపు విషయంలో ప్రామాణికత కనిపించేది. కానీ ఇలా ఏ ఒక్కచోట కూడా పారదర్శకమైన విధానాన్ని అవలంబించడం లేదు. మరోవైపు అధికారుల వాహనాలతోపాటు గతంలో ప్రజాప్రతినిధులుగా ఉన్న కౌన్సిలర్లు, కార్పొరేటర్లలో కొందరు వ్యక్తులు బల్దియా డబ్బుతోనే డీజిల్? పోయించారనే విమర్శలున్నాయి. అక్కడ అసలే అరకొర నిధులతో అభివ ృద్ధి కుంటుపడుతున్న సమయంలో ఇంధన డబ్బునైనా పక్కాగా ఖర్చుచేస్తే ప్రజల నుంచే వచ్చే సొమ్ము ఆదా కానుంది. జమ్మికుంట పురపాలిక ఆఫీస్?లో డిసెంబర్? 26న ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. చదును చేసే ట్రాక్టర్?కు రోజుకు రూ.5 వేల డీజిల్? వినియోగించినట్లు రికార్డులో ఉండటంతో అనుమానించారు. అప్పుడప్పుడు వినియోగించే ట్రాక్టర్?కు ప్రతి రోజూ డీజిల్? ఖర్చులెందుకు రాశారని ప్రశ్నించగా సిబ్బంది నుంచి అన్ని పొంతన లేని సమాధానమొచ్చింది. డీజిల్? వినియోగంలో అక్రమాలు గుర్తించినట్లు అనిశా అధికారులు ప్రకటించారు. దీంతో పాటు కార్యాలయ తనిఖీల్లో రూ.41 వేలు రసీదులకు అదనంగా ఉండటం వల్ల వాటిని సీజ్? చేశారు. గతంలో కరీంనగర్? కార్పొరేషన్?లోనూ డీజిల్? కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రాత్రి వేళలో గుట్టుచప్పుడు కాకుండా నీటి ట్యాంకర్ల ట్రాక్టర్?ల నుంచి డీజిల్?ను సిబ్బంది బయటకు తీస్తున్న వీడియోలు వచ్చాయి. జనరేటర్లకు ఇంధనం వినియోగించకున్నా రోజూ పోస్తున్నట్లు లెక్కలు రాశారని కొందరు సామాజిక కార్యకర్తలు సమాచార హక్కు చట్టం వివరాలతో బహిర్గతం చేశారు. వీరిపై విద్యుత్తు అంతరాయం లేకున్నా డీజిల్? కోసం రూ.15-20 వేలు వెచ్చించిన తీరు, అదనంగా లీటర్ల కొద్దీ ఇంధనాన్ని దుర్వినియోగంపై విమర్శలొచ్చాయి. రామగుండం కార్పొరేషన్?లో ప్రతి నెలా పెట్రోల్?, డీజిల్? ఖర్చులో రూ.6 లక్షల వరకు అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలపై విజిలెన్స్? అధికారులు విచారణ జరిపారు. కొత్తగా కొనుగోలు చేసిన వాహనాల విషయంలో వచ్చిన ఫిర్యాదు మేరకు ఇంధన లెక్కల బయటికి తీశారు. జగిత్యాల పురపాలికలో గత సంవత్సరం మార్చిలోనే రూ.16 లక్షలు నకిలీ బిల్లులు రికార్డుల్లో నమోదు చేసినట్లు విమర్శలొచ్చాయి. ఏడాదికి రూ. అర కోటికి పైగా దుర్వినియోగమవుతుండటంపై ఫిర్యాదు రావడంతో కలెక్టర్? విచారణ ఆదేశించారు.

# ఒకే అసెంబ్లీ సీటుకు వెయ్యి మందికిపైగా పోటీ

- **1032 మందిని ఓడించిన నాయకురాలు**

**టీ మీడియా, జనవరి 2 , తమిళనాడు :**



ఏదైనా రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఒక నియోజకవర్గంలో మహా అయితే ఐదుగురు లేదా 25 మంది, మరి ఎక్కువలో ఎక్కువ 50 మంది వరకు పోటీ చేస్తారు. అయితే 1996లో తమిళనాడులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓ నియోజకవర్గంలో ఏకంగా 1033 మంది బరిలో నిలిచారు. ఈ విషయంలో అప్పట్లో సంచలనమైంది. అందుకే ఈ స్టోరీలో ఆ ఎన్నికల్లో అంత మంది బరిలో దిగడానికి కారణాలేంటి? పోటీలో గెలిచిన అభ్యర్థి ఎవరు? అంత మందికి ఎన్నికల గుర్తు కేటాయింపు ఎలా జరిగింది? వంటి విషయాలు సవిరంగా ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**సక్సెస్ ఫుల్?గా ఎన్నికలు నిర్వహించిన ఈసీ**

ఇప్పుడు ఈవీలం ద్వారా ఎన్నికలు జరుగుతున్న కాలంలోనే ఒక నియోజకవర్గంలో 50 మంది అభ్యర్థులు పోటీ చేస్తే పోలింగ్ స్టేషన్ కు నాలుగు ఓటింగ్ యంత్రాలను ఏర్పాటు చేయాల్సి వస్తోంది. 1996 నాటికి ఈవీఎంలు అందుబాటులోకి రాలేదు. దీంతో బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలు జరిగేవి. అయినప్పటికీ మోడక్కురిచ్చి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికలను ఈసీ విజయవంతంగా నిర్వహించింది.

**రైతు సంఘాల నాయకులు భారీ సంఖ్యలో నామినేషన్లు**

ఈరోడ్ జిల్లా రైతులు తమ సమస్యలు, పలు డిమాండ్ల సాధన కోసం నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ద ృష్టిని ఆకర్షించడానికి రైతు సంఘాల తరపున 1000 మందికి పైగా అభ్యర్థులు మోడక్కురిచ్చి నుంచి బరిలో దిగారు. అలాగే తమిళనాడులో ప్రధాన పార్టీలైన డీఎంకే, అన్నాడీఎంకే తరఫున కూడా అభ్యర్థులు పోటీ చేశారు. మోడక్కురిచ్చి నియోజకవర్గంలో మొత్తం 1,033 నామినేషన్లు దాఖలు అయ్యాయి. దీంతో ఎన్నికల సంఘం ఉలిక్కిపడింది. అంతలోనే పోలింగ్ తేదీ వచ్చేసింది.

దీంతో ఆ ఒక్క నియోజకవర్గానికి మాత్రమే ఎన్నికలను వాయిదా వేసింది. ఆ తర్వాత మోడక్కురిచ్చి నియోజకవర్గంలో ఎన్నికల కోసం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు ఈసీ అధికారులు. 1033 మంది అభ్యర్థుల పేర్లతో కూడిన 120 పేజీల బ్యాలెట్ బుక్?ను ముద్రించారు. పోలింగ్ రోజున ప్రతి ఓటరుకు బ్యాలెట్ పుస్తకాన్ని ఇచ్చారు. ఈ క్రమంలో ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థిని బుక్?లో వెతుక్కుని ఓటేశారు. కాగా, ఈ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు ఈసీ చిహ్నాలను కేటాయించలేకపోవడం గమనార్హం.

**1030 మంది డిపాజిట్ గల్లంతు**

ఈ ఎన్నికల్లో పోటీ చేసిన 1033 మంది అభ్యర్థులలో 1030 మంది డిపాజిట్ కోల్పోయారు. 88 మందికి ఒక్క ఓటు కూడా రాలేదు. 158 మంది ఒకే ఒక్క ఓటును పొందారు. డీఎంకే తరపున పోటీ చేసిన సుబ్బులక్ష్మి జగదీశన్ 39,540 ఓట్ల తేడాతో విజయం సాధించారు. జగదీశన్?కు 64,436 ఓట్లు కాగా, అన్నాడీఎంకే అభ్యర్థికి కేవలం 24,894 ఓట్లు మాత్రమే పడ్డాయి. మోడక్కురిచ్చి ఎన్నికల తర్వాతే ఈసీ కీలక నిర?యం తీసుకుంది. ఎక్కువ మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించడానికి వివిధ ఎన్నికల సంస్కరణలను తీసుకొచ్చింది. ముఖ్యంగా, అభ్యర్థుల డిపాజిట్ మొత్తాన్ని పెంచింది. అదనంగా, పోటీ చేసే అభ్యర్థికి అదే నియోజకవర్గానికి చెందిన 10 మంది బలపర్చాలని నియమాన్ని ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా ఎన్నికల సంస్కరణలను తీసుకురావడానికి మోడక్కురిచి శాసనసభ ఎన్నిక ప్రధాన కారణమని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

**డీఎంకే భారీ కేతనం**

1996లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే) విజయదుంధుబి మోగించింది. 234 సీట్లకుగానూ 221 సీట్లను గెల్చుకుని ఘన విజయం సాధించింది. దీంతో డీఎంకే నాయకుడు కరుణానిధి సీఎం అయ్యారు. ఈ ఎన్నికల్లో ఏఐఏడీఎంకే ఘోర పరాభవం చవిచూసింది. కేవలం నాలుగు సీట్లకే పరిమితమైంది.

# నిందితుడు సోనియాను ఎలా కలిశాడు

(మొదటిపేజీ తరువాయి..)

ముఖ్యమంత్రి కార్యాలయంపై ఆరోపణలు చేసిన అదూర్ ప్రకాశ్?, ఈ విషయంలో తనకు ఎలాంటి సంబంధం లేదని, తనను ఆహ్వానించినందుకే అక్కడికి వెళ్లానని పేర్కొన్నారు. అయితే పొట్టి పిలిచినప్పుడల్లా తప్పనిసరిగా వెళ్లే వ్యక్తి అతనేనా? పొట్టి పిలుపునకు ఎందుకు వెళ్లాలి? అని విజయన్? ప్రశ్నించారు.

### సిట్? తన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తోంది!

ఇదిలా ఉండగా శబరిమల బంగారం కేసుకు సంబంధించిన దర్యాప్తు సరైన పద్ధతిలోనే జరుగుతోందని, ఇందులో కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దర్యాప్తు అవసరం లేదని విజయన్ ఇదివరకే? పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి దర్యాప్తు అత్యంత కచ్చితత్వంతో జరుగుతోందని, సిట్? తన బాధ్యతను సమర్థవంతగా నిర్వహిస్తోందని చెప్పారు. దర్యాప్తులో ముఖ్యమంత్రి కార్యాలయం ఎటువంటి పాత్ర పోషించదని, అలాగే దర్యాప్తులో రాజకీయ జోక్యం జరగుతోందన్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. అదే విధంగా సిట్ అవసరమని భావిస్తే ఎవరినైనా ప్రశ్నించే అధికారం వారికి ఉంటుందని తెలిపారు.మరోవైపు బంగారం కేసలో ప్రధాన నిందితుడు ఉన్నిక ృష?న్ పొట్టిని ప్రత్యేక దర్యాప్తు బ ృందం (సిట్)? ఇప్పటికే అరెస్ట్? చేసింది. ఈ కేసుకు సంబంధించి? కేరళ హైకోర్టుకు తన రెండో నివేదికను కూడా సిట్ సమర్పించింది. ఇదిలా ఉండగా సోమవారం శబరిమల బంగారం దొంగతనం కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బ ృందం మరొకరిని అరెస్టు చేసింది. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు మాజీ సభ్యుడు విజయకుమార్‌ను తిరువనంతపురం నుంచి అదుపులోకి తీసుకుంది.

### అసలేంటీ వివాదం?

శబరిమలలో గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలపై బంగారు పూత పూసిన రాగి తాపడాలను 2019లో మరమ్మతుల నిమిత్తం తొలగించారు. వాటిని సరిచేయించి కొత్త బంగారు పూత తాపడాలను అందిస్తానని ఉన్నిక ృష?న్ అనే వ్యక్తి తీసుకెళ్లారు. ఈ పనిని చెన్నైలోని ఓ సంస్థకు అప్పగించారు. అయితే 2019లో వాటిని తొలగించే సమయంలో తాపడాల బరువు 42.8 కిలోలుగా ఉన్నట్లు రికార్డుల్లో ఉంది. అయితే, ఆ తాపడాలను తమ వద్దకు తెచ్చినప్పుడు బరువు 38.28 కిలోలు మాత్రమే ఉందని సదరు కంపెనీ పేర్కొంది. దీంతో ఈ వివాదం తలెత్తింది.

# దేశంలో వైట్ కాలర్ ఉగ్రవాదం పెరుగుతోంది

(మొదటిపేజీ తరువాయి..)

వైద్యులు మందులు రాస్తారు. ఐతే కొందరి వైద్యుల చేతుల్లో ఆర్‌డీఎక్స్ ఉంది. జ్ఞానంతో పాటు సంస్కారం కూడా ఉండాలి.”

### నీతి, నైతికత ముఖ్యం

‘విద్య ఉద్దేశం కేవలం వ ృత్తిపరమైన విజయం మాత్రమే కాదు, నైతికత, నీతి, మానవ వ్యక్తిత్వ వికాసం కూడా. నవంబర్? 10న ఎర్రకోట వెలుపల బాంబు పేలుడు జరిగింది. ఈ ఘటనలో 15 మంది మరణించారు. ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారులను డాక్టర్ ఉమర్ ఉన్? నబీ నడిపాడు. ఈ కేసు దర్యాప్తులోనే వైట్?-కాలర్ ఉగ్రవాద ముఠా గురించి తెలిసింది. దీని ఫలితంగా ముజమ్మిల్ గనాయ్?, అదీల్ రథర్?, షహీనా సయీద్? అనే ముగ్గురు వైద్యులతోపాటు, మరికొందిరిని అరెస్టు చేశారు” అని రాజ్?నాథ్ తెలిపారు.

### రక్షణ రంగ స్టార్టప్?లు

దేశంలో ప్రస్తుతం అనేక రక్షణ రంగ స్టార్టప్?లు అదుతేంగా పనిచేస్తున్నాయని రాజ్?నాథ్? సింగ్ పేర్కొన్నారు. రానున్న 15-20 ఏళ్లలో ఆయుధాల విషయంలో భారత్ పూర్తిగా స్వావలంబన సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తంచేశారు. క ృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్?, ఇతర సాంకేతికతలు ప్రజల జీవితాలను, పనితీరుని మారుస్తున్నాయని అన్నారు. వీటిని భారతదేశ అభివ ృద్ధిని మరింత ముందుకు నడిపించడానికి సానుకూలంగా ఉపయోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం భారత్? ప్రపంచంలో నాల్గో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని, 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తోందని రాజ్?నాథ్ సింగ్ అన్నారు. ఈ ప్రయాణంలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు ఆత్మగౌరవం, అహంకారం మధ్య ఉన్న తేడాను అర్థం చేసుకోవాలని, వాటి మధ్య ఉన్న సన్నని గీతను ఎప్పుడూ దాటవద్దని ప్రజలను కోరారు. ఆత్మగౌరవాన్ని ఎప్పుడూ అహంకారంగా మారనీయవద్దని ఆయన అన్నారు.

### మేవాఢ్? రాజా ఘనత

రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్‌లో భూపాల్ నోబుల్స్ విశ్వవిద్యాలయాన్ని 1923లో మేవాఢ్? రాజా మహారాణా భూపాల్? సింగ్? జీ స్థాపించారు. నేటికి ఆ యూనివర్సిటీకి 104 వసంతాలు. ఈ సందర్భంగా రాజ్?నాథ్? సింగ్ ఆయనకు నివాళులు అర్పించారు. మహారాణా భూపాల్? సింగ్ ఒక గొప్ప పాలకుడు మాత్రమే కాదని, దూరద ృష్టి కలిగిన విద్యావేత్త, నిబద్ధత కలిగిన దేశభక్తుడని కొనియాడారు. ‘భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సంస్థానాల విలీనం జరిగింది. ఆ సమయంలో మహారాణా భూపాల్ సింగ్?జీ తన సంస్థానాన్ని స్వఛ్ఛందంగా భారత్?లో విలీనం చేశారు. ఆయన తన రాజ్యం గురించి, సంపద, ఐశ్వర్యం గురించి చింతించలేదు’ అని రాజ్?నాథ్ అన్నారు.వాస్తవానికి మహారాణా భూపాల్ సింగ్? 1930-48 వరకు మేవాఢ్? (ఉదయ్?పుర్?) సంస్థానాన్ని పాలించారు. 1948 నుంచి 1955లో మరణించే వరకు ఆయన రాజస్థాన్? మొదటి రాజప్రముఖ్?గా పనిచేశారు.

# కేఎల్‌ఆర్ స్కూల్ బస్ బోల్తా

(మొదటిపేజీ తరువాయి..)

బాబాగుడి వద్ద బోల్తా పడింది. ప్రమాద సమయంలో 60 మంది విద్యా ర్థులకు గాయాలు కాగా ఇందులో ఇద్దరు విద్యా ర్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి.మరొక విద్యార్థి బస్సులోనే ఇరుక్కు పోయారు.విద్యార్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాత బస్సు కావటం స్టీరింగ్ పట్టి వేయడంతో డ్రైవర్ బస్సు వేగాన్ని కంట్రోల్ చేయకపోవడంతోని ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. విద్యార్థులను తరలించే స్కూల్ బస్ ను తనిఖీలు చేసి ఫిట్నెస్ సర్టిఫికెట్లను మంజూరు చేసే ఓ ఆర్టిఏ అధికారి కళాశాల యాజమాన్యం ఇచ్చే ముడుపులకు అలవాటు పడి ఈ బస్ కు ఫిట్నెస్ అనుమతులు, పర్మిషన్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని, ప్రమాదానికి బాధ్యత ఆ అధికారి వహిస్తారా, లేదా యాజమాన్యం వహిస్తుందా అని విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.కాగా ప్రమాద సమయంలో ఒక విద్యార్థిని బస్సులో ఇరుక్కుపోయినట్లు సమాచారం కాగా, ఆమె పరిస్థితి సీరియస్‌గా ఉన్నట్లు తెలు స్తోంది. మిగతా విద్యార్థులకు కూడా తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే స్పందించి వారిని సమీపంలోని ఆసు పత్రులకు ఇతర వాహనాల్లో తరలించా రు.ప్రమాదానికి గల కారణాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉండగా, సమాచారం అందిన వెంటనే అశ్వాపురం సిఐ గూడ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఘ టన స్థలా నికి చేరుకుని సహాయక చర్య లు చేపట్టారు. విద్యార్థులను స్కూళ్లకు కళాశాలకు తరలించే ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ఇతర రాష్ట్రాల నుండి తక్కువ ధరలకే కాలం చెల్లిన బస్సులను కొనుగోలు చేసి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.మరో వైపు బస్సులను తనిఖీలు చేసే ఆర్టిఏ అధికారుల పట్టింపే లేని కారణంగా తనిఖీలు శూన్యంతోనే తరచూ ఇలాంటి ఘటనలు పునరావ ృతం అవుతున్నాయ ని అలాంటి అధికారులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.కాలం చెల్లిన బస్సులతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడు తున్న ప్రైవేట్ పాఠశాల,కళాశాలయా జమాన్యాలపై చర్యలు తీసుకోవాలని స్కూల్ బస్సుల భద్రతను సమీక్షించి విద్యార్థుల ప్రాణాలకు భరోసా కల్పించా లని ఆయా విద్యార్థి %జ% నాయకు లు డిమాండ్ చేశారు. ప్రమాద ఘటనపై బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతా రావు స్పందించారు. ఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులను వైద్యశాలకు తరలించేందుకు తన వంతు సహకారం అందించారు.

# సామూహిక సేద్యం - కూరగాయలకూ బీమా

- తెలంగాణలోనూ కేరళ సాగు విధానం!

**టీ మీడియా, జనవరి 2, హైదరాబాద్ బ్యూరో :**

ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు శిక్షణ, కూరగాయలకూ పంటల బీమా అమలు, సామూహిక పంట క్షేత్రాలు, సాగుపై పంచాయతీల నిరంతర పర్యవేక్షణ, ధరల సంక్షోభం ఏర్పడిన సమయాల్లో పెట్టుబడికి 20 శాతం కలిపి మూలధర నిర?యం, ఉత్పత్తుల విక్రయాలకు ప్రత్యేక క్లస్టర్లు, ప్రభుత్వం, రైతులు, ఆర్థిక సంస్థల భాగస్వామ్యంతో ఏర్పాటైన ప్రత్యేక సంస్థ ద్వారా వ్యవసాయ సాగుకు ఊతం’ ఇది కేరళలో కూరగాయలు, పండ్లు, ఇతర ఉద్యాన పంటల సాగు విధానం.తెలంగాణలోనూ దీన్ని అమలు చేయాలంటూ ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్? నివేదికను ఇచ్చింది. గ్రామ స్థాయి పంటల ప్రణాళిక, క్లస్టర్? ఆధారిత మార్కెటింగ్? ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందని చెప్పింది. కమిషన్? ఛైర్మన్? కోదండరెడ్డి నేత ృత్వంలోని బ ృందం ఇటీవల కేరళలో ఉద్యాన పంటల సాగుపై అధ్యయనం చేసి, నివేదికను రూపొందించారు. అందులో ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.



**కేరళలో ఇలా చేస్తారు**

పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు ఇలా విభిన్న పంటల సాగు, ఆధునిక సాంకేతికత వినియోగం వంటి వాటితో ఉద్యానరంగంలో కేరళ ముందంజలో ఉంది. దేశ వ్యాప్తంగా ఉన్న ఉద్యాన సాగులో 33 శాతం వాటాను ఈ రాష్ట్రమే కలిగి ఉంది. ప్రతి గ్రామం దిగుబడి లక్ష్యాలతో కూడిన పంటల ప్రణాళికను సిద్ధం చేస్తుంది. ఇక్కడ ఎక్కువ మంది రైతులు సామూహిక వ్యవసాయం చేస్తారు. అలాగే పురుగు మందులు వినియోగించకపోవడం, సంప్రదాయ తెగుళ్ల నివారణ, ఎరువుల తయారీ వంటి పద్ధతులకు రైతులు ప్రాధాన్యం ఇస్తున్నారు. టెర్రస్? ఫార్మింగ్?, గ్రో బ్యాగులు, వర్టికల్? గార్డెన్స్? వంటి వినూత్న పద్ధతులను పాటిస్తూ వస్తున్నారు. కుటుంబ శ్రీ మహిళ బ ృందాలు నర్సరీలు, మార్కెటింగ్?లో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నాయి. ప్రతి గ్రామంలోనూ పెట్టుబడి సాయం, సాగు పద్ధతులపై శిక్షణ, బ్రాండింగ్?పై పంచాయతీ పాలకవర్గాలు, వ్యవసాయాధికారుల నిరంతర పర్యవేక్షణ ఉంటూ వస్తుంది.

**50 శాతం రాయితీ ఇస్తున్న ప్రభుత్వం**

కూరగాయలు, పండ్ల ప్రోత్సాహక మండలి (వెజిటబుల్స్? అండ్? ఫ్రూట్స్? ప్రమోషన్? కౌన్సిల్? ఆఫ్? కేరళ- వీఎఫ్?పీసీకే) రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం, బ్యాంకులు 30 శాతం, రైతులు 20 శాతం భాగస్వామ్యంతో నడిచే ప్రత్యేక సంస్థ ఇది. విత్తనాల సరఫరా నుంచి ఉత్పత్తుల మార్కెటింగ్? వరకు రైతులకు సాయం అందిస్తోంది. 15-20 మంది రైతులతో ఒక్కో క్లస్టర్? ఏర్పాటు చేశారు. భూసార పరీక్షలు, సాంకేతికతలపై సంస్థ శిక్షణ, సాగు ప్రణాళికలు, క్షేత్ర పర్యటనలను నిర్వహిస్తోంది. నాణ్యమైన విత్తనాలు, సామగ్రి, నారు వంటి వాటికి రాయితీపై లేదా ఉచితంగా సరఫరా చేస్తోంది. సంస్థకు సొంతంగా టిషష్యు కల్చర్? ల్యాబొరేటరీతో పాటు కూరగాయలు, పండ్ల నారు యూనిట్లు ఉన్నాయి. ఊరూరా ఆహారశుద్ధి యూనిట్లను నిర్వహిస్తూ వస్తోంది.

కూరగాయలు, పండ్ల వ్యాపారం కోసం ప్రభుత్వం ఒక్కో క్లస్టర్?కు 12 గుంటల భూమి కేటాయించనుంది. రైతులు తాము పండించిన కూరగాయలను అక్కడికి తీసుకువచ్చి వినియోగదారులతో పాటు వ్యాపారులు సరకు కొనుగోలుకు అక్కడికే రానున్నారు. రైతులు మెరుగైన ఆదాయం పొందేలా ప్రత్యేకంగా క్లస్టర్? ఆధారిత మార్కెటింగ్? వ్యవస్థను ఏర్పాటు చేశారు. మార్కెట్? సమాచార కేంద్రం ఆధ్వర్యంలో రాష్ట్రంలోనూ, ఇతర రాష్ట్రాల్లోని ప్రధాన హోల్?సేల్? మార్కెట్ల నుంచి సమాచారం సేకరించనున్నారు. ధరలు, డిమాండ్?కు అనుగుణంగా రైతులకు సాగు ప్రణాళికను అందించనున్నారు.సాధారణ రైతులతో పాటు కౌలు రైతులకు ప్రభుత్వం కూరగాయ పంటల బీమా పథకాన్ని అమలు చేస్తోంది. ప్రతి 4 గుంటల భూమికి రూ.10 ప్రీమియం. కూరగాయలు, పండ్లుకు ప్రభుత్వం సేఫ్? టు ఈట్? పేరిట బ్రాండింగ్? ఇస్తూ విస్త ృతంగా ప్రచారం అనేది కల్పిస్తోంది. సుభిక్ష కేరళం పథకం కింద ఇంటింటా తోట(గార్డెన్?) ఏర్పాటుకు విత్తనాలు, పరికరాలను అందిస్తూ వస్తోంది.

# రూ.206 కోట్లు కొల్లగొట్టిన శ్రేయ గ్రూప్ సంస్థ

- ఆస్తుల జప్తునకు ప్రభుత్వం అనుమతి

**టీ మీడియా, జనవరి 2, కర్నూలు :**

ప్రజల ఆశలే వారికి అవకాశాలు నమ్మించి దోపిడీ చేసి బోర్డు తిప్పేస్తున్నారు. సైబర్ నేరగాళ్లది ఒక ఎత్తైతే ట్రేడింగ్, అధిక వడ్డీలు, మనీ యాప్‌ల పేరిట నగదు వసూలు చేసే మోసగాళ్లు మీ డబ్బుకు మాదీ పూచీ అంటూ ప్రలోభపెడుతున్నారు. ప్రజల ఆశను అవకాశంగా మలచుకుని వారిని నమ్మించి నిలువునా మోసం చేస్తున్నారు కేటుగాళ్లు. మీరు కొంత డబ్బు చెల్లిస్తే చాలు రోజు వారీగా మీ బ్యాంకు ఖాతాలో మేము కొంత నగదును జమచేస్తామని నమ్మించారు. అనుకున్న టార్గెట్ రీచ్ అయిన వెంటనే అక్కడి నుంచి ఉడాయిస్తున్నారు. అయితే కర్నూలు జిల్లాలో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. అయితే దీనిని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం సంస్థపై చర్యలకు ఆదేసించింది, .కర్నూలు జిల్లా కేంద్రంలో అధిక వడ్డీలు ఆశ పెట్టి డిపాజిట్లు వసూలు చేసి ప్రజలను మోసం చేసిన సంస్థపై ప్రభుత్వం చర్యలకు ఆదేశించింది. 8,128 డిపాజిటర్ల నుంచి రూ.206 కోట్లు కొల్లగొట్టిన శ్రేయ గ్రూప్ ఆస్తుల అటాచ్?మెంట్?కు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రేయ గ్రూప్, ఆ సంస్థ ఛైర్మన్ హేమంత్ కుమార్ రాయ్, అతని భార్య, సంస్థ సీఈవో సంగీతారాయ్?ల పేరిట జూపాడు బంగ్లా మండలం పారుమంచాలలోని రూ.3 కోట్ల 12 లక్షల విలువైన 51.55 ఎకరాల భూమి అటాచ్ చేసేందుకు సీఐడీకి అనుమతి మంజూరు చేసింది.




**స్కీంలు పెట్టి ప్రజల నుంచి డిపాజిట్లు సేకరణ**

5 ఏళ్ల క్రితం కర్నూలు బిర్లా కాంపౌండ్?లో శ్రేయా ఇన్రాఫ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట సంస్థను ఏర్పాటు చేసిన నిందితులు ప్రజలను భారీ మోసం చేశారు. అధిక వడ్డీలు ఇస్తామని పలు స్కీంలు పెట్టి ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించారు. పీపీబీ, జీఐబీ, వీఐపీ పేర్లతో నకిలీ పెట్టుబడి పథకాలుపెట్టి 2023 నవంబర్?లో బోర్డు తిప్పేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేయగా సీఐడీ దర్యాప్తునకు కూటమి ప్రభుత్వం ఆదేశించింది.ఏ1గా శ్రేయ గ్రూప్, ఏ2 హేమంత్ కుమార్ రాయ్, ఏ3 సంగీత రాయ్?లుగా చేర్చుతూ సీఐడీ దర్యాప్తు చేసింది. 8,128 డిపాజిటర్ల నుంచి రూ.206 కోట్లు వసూలు చేసి మోసం చేసినట్లు సీఐడీ గుర్తించింది. అధిక లాభాల ఆశచూపి ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించి మోసం చేసినట్లు పోలీసులు తేల్చారు. మోసం చేసిన సొమ్ముతో పలు ప్రాంతాల్లో నిందితులు విలువైన ఆస్తులు కొనుగోలు చేసినట్లు తేల్చారు. ప్రస్తుతానికి రూ.3 కోట్ల 12 లక్షల విలువైన 51.22 ఎకరాల భూమి అటాచ్?మెంట్?కు ప్రభుత్వం అనుమతించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఆదేశాలు జారీ చేశారు.





# ప్రాణాలు తీస్తున్న చైనా మాంజా

- విషాదంగా మారుతున్న పతంగుల సరదా
- ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అన్సార్

**టీ మీడియా, జనవరి 2, టేక్మాల్ :**

చైనా మాంజాతో ప్రతి సంవత్సరం భారతదేశంలో ప్రమాదాలు మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి చైనా మాంజ వాడకం వల్ల మనుషులకు పక్షులకు జంతువులకు ప్రాణాపాయం కలుగుతుంది ఇది మెడ కోసుకోవడం పక్షుల రెక్కలు తెగిపోవడం వంటి తీవ్ర గాయాలకు కారణం అవుతుంది పర్యావరణానికి హానికరం బైక్ రైడర్ల మెడకు చుట్టుకోవడం నడుచుకుంటూ వెళ్లే వారి గొంతులు కోయడం ముఖం, చేతులకు గాయాలు చేయడం వంటివి జరుగుతాయి దీనికి గాజు పొడి పోయడం వల్ల విద్యుత్ తీగలకు తగిలితే షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉంది. ప్రతి సంవత్సరం వందలాది పక్షులు జంతువులు గాయపడుతూనే ఉన్నాయి, చైనా మాంజ సింథటిక్ నాన్ బయోడిగ్రేడబుల్ కాబట్టి సంవత్సరాలు తరబడి పర్యావరణంలో ఉండిపోతుంది ఇది డ్రైనేజీలను కూడా అడ్డుకుంటుంది కాబట్టి చైనా మాంజ వాడకూడదు. పత్తి దారంతో తయారుచేసిన దారం మాత్రమే వాడాలని అని ఆయన తెలియజేశారు.



# లైన్మెన్ లక్పతికి మాతృ వియోగం

- మహాప్రస్థాన యాత్రలో యూనియన్ నేత రవీందర్

**టి మీడియ, జనవరి 2 ,ఇనుగుర్తి:**

మండలంలోని చిన్న ముప్పారం విద్యుత్ సబ్ స్టేషన్ లైన్మెన్ మాలోతు లక్పతికి మాత ృవియోగం జరిగింది. దీంతో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం మానుకోట డివిజన్ అధ్యక్షులు పంజాల రవీందర్ లక్పతిని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. భౌతికకాయానికి నివాళులు అర్పించారు.మహాప్రస్థాన యాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట యూనియన్ నాయకులు రవి, విజయ్, వీరన్న, యశ్వంత్, అంబేద్కర్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.